ఎపి ఐసెట్‌కు 90.83 శాతం హాజరు

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

రాష్ట్ర వ్యాప్తంగా ఎంబిఎ, ఎంసిఎ కోర్సులలో ప్రవేశాలకు నిర్వహించిన సంయుక్త ప్రవేశ పరీక్ష ఎపి ఐసెట్ -2025 ప్రశాంతంగా ముగిసింది. బుధవారం రెండు సెషన్లుగా జరిగిన ఈ పరీక్షకు 37,572 మంది విద్యార్థులు దరఖాస్తు చేయగా 34,131 మంది హాజరయ్యారు. ఉదయం సెషన్ పరీక్షకు 90.15 శాతం మంది, మధ్యాహ్నం సెషన్‌కు 91.52 శాతం మంది హాజరయ్యారు. మన రాష్ట్రంతో పాటు, హైద్రాబాద్ కేంద్రంతో కలుపుకొని మొత్తం 94 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు సెట్ కన్వీనర్ ఆచార్య ఎం శశి తెలిపారు. ఉదయం నిర్వహించిన మొదటి సెషన్ పరీక్ష సెట్ కోడ్ ఎయు ఉపకులపతి ఆచార్య జిపి రాజశేఖర్ విడుదల చేయగా, మధ్యాహ్నం నిర్వహించిన పరీక్ష సెట్ కోడ్ ఎయు రిజిస్ట్రార్ ఆచార్య ఇఎన్ ధనంజయరావు విడుదల చేశారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎన్ కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న తాబేళ్లతో అటవీశాఖాధికారులు

అక్రమంగా తరలిస్తున్న 347 తాబేళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-మోతుగూడెం (అల్లూరి జిల్లా)

అక్రమంగా తరలిస్తున్న 347 తాబేళ్లను అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు అటవీ డివిజన్, లక్కవరం రేంజ్ పరిధిలోని తులసిపాక గ్రామ శివారు ప్రాంతం సోకిలేరు బ్రిడ్జి వద్ద బుధవారం అటవీ శాఖాధికారులు స్వాధీనం చేసుకున్నారు. లక్కవరం రేంజ్ అటవీ క్షేత్రాధికారి గవిరెడ్డి వెంకట నానాజీ కథనం ప్రకారం.. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నుంచి ఒడిశా రాష్ట్రానికి ఆటోలో పన్నెండు బస్తాల్లో తరలిస్తున్న 347 తాబేళ్లను అటవీ అధికారులు స్వాధీనం చేసుకొని, అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం ఏరుపల్లి గ్రామంలో విక్రేత నెల్లూరి శ్రీనును అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న 347 తాబేళ్లలో 65 మృతి చెందాయి. వాటిని చెక్‌పోస్టు సమీప అటవీ ప్రాంతంలో దహనం చేశారు. మిగిలిన 282 తాబేళ్లను చింతూరు శబరి నదిలో విడిచిపెట్టినట్టు నానాజీ తెలిపారు.

అల్లూరి స్ఫూర్తితో ప్రజాపోరాటాలు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

అల్లూరి వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న వి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో ప్రజాపోరాటాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో బుధవారం అల్లూరి సీతారామరాజు 101వ వర్థంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి ఫోటోకు పూలదండ వేసి నివాళులు అర్పించిన అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ 1924లో అల్లూరి ప్రాణత్యాగం చేశారన్నారు. అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్యపోరాటంలో గిరిజనులను కూడగట్టి బ్రిటీషర్లకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. గిరిజనులకు జరుగుతున్న దోపిడీ నుంచి కూడా వారిని విముక్తి చేసేందుకు ఆయన జీవితాంతం పోరాడారన్నారు. నేడు పాలకవర్గాలు ఏజెన్సీ ప్రాంతాల్లోని భూములు, అటవీ సంపదతో పాటు గనులనూ అదాని, అమిత్‌షా కంపెనీలకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. గిరిజనుల రక్షణకు 1/70 యాక్ట్‌తో పాటు గ్రామ సభలకు అధికారాలు ఉన్నాయన్నారు. కులగణన జరపాలని సిపిఎంతో పాటు అనేక విపక్షాలు డిమాండ్ చేస్తే ఇది అర్బన్ నక్సలిజం అని కబుర్లు చెప్పిన మోడీ నేడు చేపడతామని అంగీకరించారన్నారు. డిఎస్‌సి రిక్రూట్‌మెంట్‌లో ఆదివాసీలకు న్యాయం చేయాలి. జీఓ నెంబరు 3ని వేరే రూపంలో పునరుద్ధరిస్తామని అరకు పర్యటనలో సిఎం చంద్రబాబు చెప్పారని, దానిని పునరుద్ధరించకుండానే డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. 1600 పోస్టులకు గాను 54 పోస్టులకు గిరిజనులకు దక్కుతాయన్నారు. రెండు రోజుల పాటు గిరిజనుల బంద్ విజయవంతం కావడంతో తప్పనిసరి పరిస్థితిలో ప్రభుత్వం చర్యలకు సిద్ధపడిందన్నారు. జీఓ నెంబరు 3ని వేరే రూపంలో పునరుద్ధరిస్తూ ఆర్డినెన్స్ తేవాలన్నారు. ఇప్పటికే 1200మంది తాత్కాలిక ఉద్యోగులు అక్కడ పనిచేస్తున్నారని, గిరిజనులకు ప్రత్యేక డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చి గిరిజనులకు మాత్రమే ఉద్యోగాలిచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి. బలరాం మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితమంతా గమనిస్తే పరిశీలించడం, అధ్యయనం చేయడం, ప్రజలను కూడగట్టడంతో పోరాటాలు చేసేవారన్నారు. పార్లమెంట్‌లో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అల్లూరి నడయాడిన నేలలో ఆనాటి చారిత్రక చిహ్నాలు కనుమరుగయ్యే ప్రమాదముందని, ప్రభుత్వం ఆర్కియాలజీ డిపార్టుమెంట్ చిహ్నాలను భద్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, బి.తులసీదాస్, ఎవి నాగేశ్వరరావు, వి.వెంకటేశ్వర్లు, వివిధ ప్రజాసంఘాల నాయకులు వై.కేశవరావు, ఆంధ్ర మాల్యాద్రి, వై.అచ్యుతరావు, కె.హరికిషోర్, ఎం. హరిబాబు, రామన్న, అనిల్, రామ్మోహన్, గుండు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిరాహార దీక్షను ప్రారంభిస్తున్న సిపిఎం రాష్ట్ర సీనియర్ నేత సీతారాం

ఇళ్ల కూల్చివేతపై అల్లూరి స్ఫూర్తితో పోరాటం

- పాలకోడేరు ఎఎస్ఆర్ నగర్‌లో నిరాహార దీక్షలో మంతెన సీతారాం

ప్రజాశక్తి - భీమవరం

పేదల ఇళ్ల కూల్చివేతలు ఆపి, వారికి ప్రత్యామ్నాయం చేసే వరకూ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో పోరాటం సాగిస్తామని సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు మంతెన సీతారాం అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు అల్లూరి సీతారామరాజు నగర్‌లో పేదల ఇళ్ల కూల్చివేతను నిరసిస్తూ ఇళ్ల శిథిలాల మధ్యలో బుధవారం సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకూ నిరాహార దీక్ష చేశారు. అల్లూరి 101వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఈ దీక్షలో కూర్చున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి గోపాలన్‌కు మంతెన సీతారాం పార్టీ కండువా వేసి దీక్షను ప్రారంభించారు. తొలుత అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంతెన సీతారాం మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పుట్టిన మోగల్లు గ్రామానికి ఆనుకుని ఉన్న అల్లూరి సీతారామరాజు నగర్‌లో పేదల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చి ఆయన ఆశయాలను తుంగలో తొక్కారన్నారు. ఇప్పటికైనా ఉండి నియోజకవర్గంలో పేదల ఇళ్ల కూల్చివేత ఆపాలని డిమాండ్ చేశారు. జెఎన్‌వి గోపాలన్ మాట్లాడుతూ పేదల ఇళ్ల వల్ల రాజు కాలువ కలుషితమవుతుందనేది వాస్తవం కాదన్నారు. ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజుకు అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి ఉంటే కాలుష్య నివారణకు ఎటువంటి చర్యలు చేపట్టాలో తెలుసుకోవాలని హితవు పలికారు. ఇళ్లు కోల్పోయిన నిరుపేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరహార దీక్షకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పాతపాటి హరికుమార్‌రాజు, పట్టణ పౌర సమాఖ్య జిల్లా కన్వీనర్ ఎం వైకుంఠరావు, ఎపి రైతుసంఘం నాయకులు బాలం విజయ్‌కుమార్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. గోపాలన్‌కు బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి ఎం రత్నరాజు కొబ్బరి నీళ్లు ఇచ్చి బుధవారం సాయంత్రం దీక్షను విరమింపజేశారు.

నేటి నుంచి తిరుపతిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు

- హాజరుకానున్న సిపిఎం అగ్రనేతలు ఎంఎ బేబీ, బివి రాఘవులు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్:

తిరుపతిలో ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతాయని, ఈ సమావేశాలకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ, పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరవుతున్నారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి నాగరాజు తెలిపారు. యశోదానగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతిలో పాతికేళ్ల తర్వాత రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతున్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా 8న రాష్ట్ర కార్యదర్శివర్గం సమావేశం జరగనుందని, అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు ఎమ్మెస్ సుబ్బలక్ష్మి విగ్రహం నుంచి భారీ ప్రజాప్రదర్శన జరుగుతుందని, తర్వాత కచ్చిపి ఆడిటోరియంలో సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సభను ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను టిడిపి కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పేదల సమస్యలు పరిష్కారం కావడం లేదని, దందాలు పెరిగాయని, అవినీతి విచ్చలవిడిగా ఉందని వీటిని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు టి సుబ్రమణ్యం, ఎస్ జయచంద్ర, ఆర్ లక్ష్మి, పి సాయిలక్ష్మి, మాధవ, పి వేణు గోపాల్, రవి పాల్గొన్నారు.

డిజైన్ల అనుమతులకు సత్వర చర్యలపై సూచన

కేంద్రానికి నివేదిక ఇస్తాం : విదేశీ నిపుణుల బృందం

ప్రాజెక్టు కార్యాలయంలో సమీక్షా సమావేశంలో విదేశీ నిపుణుల బృందం

ప్రజాశక్తి - పోలవరం

డయాఫ్రం వాల్ నిర్మాణంలో మిగతా పానెళ్ల నిర్మాణం, గ్యాప్ 1, 2 నిర్మాణాల కోసం డిజైన్ల అనుమతుల విషయంలో సత్వర చర్యలు తీసుకోనున్నట్లు కేంద్రానికి నివేదిక ఇవ్వనున్నట్లు విదేశీ నిపుణుల బృందం తెలిపింది. పోలవరం ప్రాజెక్టు కార్యాలయంలో జల వనరుల శాఖాధికారులు, కాంట్రాక్టు కంపెనీలతో విదేశీ నిపుణుల బృందం సమీక్షా సమావేశం మూడో రోజు బుధవారమూ కొనసాగింది. ఈ నెల నాలుగో తేదీన పోలవరం ప్రాజక్టుకు చేరుకున్న విదేశీ నిపుణుల బృందం గత మూడు రోజుల్లో పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అతి కీలకమైన డయాఫ్రం వాల్ నిర్మాణానికి అవసరమయ్యే అంశాలు పరిశీలించింది.

డయాఫ్రం వాల్ నిర్మాణం, బట్రస్ డ్యాం నిర్మాణం విషయంలో అధికారులకు పలు సూచనలు చేసింది. ఈ సమావేశంలో విదేశీ నిపుణులు రిచర్డ్ డొనెల్లీ, సి హించ్ బెర్గర్, జియాన్ ఫ్రాన్స్కో డి సిక్కో, డేవిడ్ బి పాల్, సిఇ నరసింహమూర్తి, పిపిఎ సభ్య కార్యదర్శి ఎం రఘురాం, కేంద్ర జల సంఘం అధికారులు సరబ్జిత్ సింగ్ భక్షి, రాకేష్ తేజ, అశ్వనీకుమార్ వర్మ, గౌరవ్ తివారీ, హేమంత్ గౌతమ్, కేంద్ర మట్టి రాతి నాణ్యతా పరిశీలనా కేంద్రం అధికారులు మనీష్ గుప్తా, లలిత్ కుమార్ సోలంకి, మేఘా కంపెనీ ప్రతినిధి అంగర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కోనేర్ల పునరుద్ధరణకు చర్యలు

- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని వివిధ గ్రామాల్లో పాడుబడి ఉన్న కోనేర్లను పునరుద్ధరించేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ చర్యలు చేపట్టింది. ఇందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులు ఆదేశాలు జారీచేసినట్లు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆ శాఖ వెల్లడించింది. ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్ కోనేర్ల పునరుద్ధరణపై దృష్టి సారించి, ఉపాధిహామీ పథకంలో ఈ పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించినట్లు పేర్కొంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉన్న 400 కోనేర్లను అధికారులు ఈ సందర్భంగా గుర్తించినట్లు వెల్లడించింది. వీటిని పునరుద్ధరించి జూన్, 2025 నాటికి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలన్న లక్ష్యంతో అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపింది.

తగ్గిన రూపాయి

న్యూఢిల్లీ : పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు చోటు చేసుకున్న వేళ డాలర్‌తో రూపాయి మారకం విలువ ఒత్తిడికి గురైంది. బుధవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 45 పైసలు క్షీణించి 84.80కు దిగజారింది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజీలో డాలర్‌తో రూపాయి విలువ 84.65-84.47 మధ్య కదలాడింది. ముడి చమురు బ్యారెల్ ధర 3.03 శాతం తగ్గి 63.59 వద్ద ముగిసింది.

విశాఖలో సివిల్ మాక్ డ్రిల్

- ఎమర్జెన్సీ సమయంలో సన్నద్ధతపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఇచ్చిన ఆదేశాల మేరకు విశాఖలో పలు చోట్ల బుధవారం సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించారు. అనుకోని రీతిలో ఉగ్రదాడులు జరిగినా, బాంబులు పేలినా, అగ్ని ప్రమాదాలు సంభవించినా ఎలా వ్యవహరించాలనే అంశాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ రక్షణ దళాలు ప్రదర్శనలు ఇచ్చాయి. ఆపరేషన్ అభ్యాస్ పేరుతో విశాఖ వన్‌టౌన్ పరిధిలోని రాణిబొమ్మ సెంటర్, క్వీన్ మేరీ బాలికోన్నత పాఠశాలలో బుధవారం సాయంత్రం వేర్వేరుగా నిర్వహించిన ఆపరేషన్లలో సివిల్ డిఫెన్స్, అగ్నిమాపక, ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్, పోలీసు, జివిఎంసి, రెవెన్యూ, సివిల్ సప్లైస్, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది, పలువురు వలంటీర్లు భాగస్వామ్యమయ్యారు. ముందుగా రాణిబొమ్మ సెంటర్‌లో రెండు భవనాల్లో ఉగ్రమూకలు పొగ బాంబులతో దాడులు చేయగా స్పందించిన అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను అదుపు చేశారు. వెనువెంటనే సంఘటనా స్థలానికి మాస్కులు ధరించి చేరుకున్న ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, సహాయక సిబ్బంది ప్రమాదంలో చిక్కుకున్న ప్రజలను కాపాడారు. నిచ్చెన సాయంతో కొందరిని కిందకు దించగా, మరికొందరిని భద్రతా సిబ్బంది మెట్ల మార్గం ద్వారా కిందకు తీసుకొచ్చారు. ప్రమాదంలో గాయపడిన వారిని హుటాహుటిన ప్రమాద స్థలానికి సమీపంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక వైద్య శిబిరాలకు తరలించి ప్రథమ చికిత్స అందజేశారు.

వన్‌టౌన్ పరిధిలోని క్వీన్ మేరీ బాలికోన్నత పాఠశాలలో ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు ప్రత్యేకంగా మాక్‌డ్రిల్ నిర్వహించాయి. ఉగ్రమూకల దాడుల నేపథ్యంలో తరగతి గదుల్లో చిక్కుకున్న విద్యార్థులను, ఉపాధ్యాయులను ఎలా రక్షించాలో, వారు ఎలా వ్యవహరించాలో ప్రదర్శనలు ఇస్తూ అప్రమత్తం చేశాయి. అలారం మోగినప్పుడు ఏ విధంగా స్పందించాలో.. సేఫ్ జోన్‌కు ఎలా చేరుకోవాలో తెలిపాయి. రోప్‌ల సాయంతో భవనాలపై నుంచి కిందకు ఎలా దిగాలో చేసి చూపించాయి. ఈ క్రమంలో ఎస్‌డిఆర్ఎఫ్ ప్రత్యేక వాహనంలో ఉండే పరికరాల వినియోగం, వాటితో ప్రమాదం నుంచి ఎలా తప్పించుకోవచ్చో ప్రజలకు అవగాహన కల్పించారు.

క్షతగాత్రులను వైద్య శిబిరానికి తరలిస్తున్న వలంటీర్లు

భవనంలో చిక్కుకున్న ప్రజలను రక్షిస్తున్న రక్షణ దళాలు

ముదివేడు నిర్వాసితులకు నష్టపరిహారమివ్వాలి

- వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

అన్నమయ్య జిల్లా ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించాలని, పునరావాసం కల్పించాలని, లీజు బకాయిల చెల్లించాలని డిమాండ్ చేస్తూ గుంటూరు జిల్లా మంగళగిరిలోని సిసిఎల్ఎ కార్యాలయం వద్ద నిర్వాసితులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అనంతరం సిసిఎల్ఎ అడిషనల్ కమిషనర్ ఎన్.ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించకుంటే జూన్ 12న నిరవధిక దీక్ష చేస్తామని, న్యాయం కోసం కోర్టుకు వెళతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 1200 ఎకరాల్లో మూడు పంటలను పండించి 300 మంది రైతులు ఆదాయం పొందేవాళ్లన్నారు. వైసిపి ప్రభుత్వం రిజర్వాయర్ కోసం రైతుల నుంచి బలవంతంగా భూములు తీసుకుందని, ఎకరాకు రూ.12 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తామని చెప్పి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు ఉత్తర్వులను కూడా అమలు చేయలేదని తెలిపారు. ప్రస్తుతం అధికార కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. 2013 భూ సేకరణ చటం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని, తీసుకున్న భూమికి ప్రత్యామ్నాయ భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు, ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితుల సంఘం నాయకులు ఆర్ రాజేష్, సి శ్రీనివాసులు, ఆర్ శ్రీనివాసులు, ఆర్ లక్ష్మీదేవి, సి కుమారి, ప్రసాద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

HDFC BANK We understand your world

బ్రాంచ్ ఆఫీస్: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, డి.నెం.40/304, కృష్ణ జ్యోత్స్ను కాంప్లెక్స్, భాగ్య నగర, మౌర్య ఇన్ హోటల్, కర్నూలు, పిన్: 518001

అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

సర్ఫేసీ చట్టం, 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) కింద చట్టబద్ధమైన 15 రోజుల విక్రయ నోటీసు

పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(2) జారీచేసిన నోటీసుకు అనుగుణంగా, సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 14 కింద జారీచేయబడిన **15.12.2022** నాటి ఉత్తర్వు ఆధారంగా, దిగువ పేర్కొన్న ఆస్తి యొక్క భౌతిక స్వాధీనాన్ని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి తీసుకున్నారు. **20-11-2021** నాటికి **రూ.2,11,38,222.61/- (రూపాయలు రెండు కోట్ల పదకొండులక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల ఇరవై రెండు అరవై ఒక్క పైసలు మాత్రమే)** ప్లస్ సెక్యూర్డ్ క్రెడిటర్‌కు రియలైజేషన్ బకాయిల నుండి **21-11-2021** నుండి వర్తించే వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలతో రికవరీ కొరకు దిగువ పేర్కొన్న తేదీన దిగువ వివరించిన ఆస్తిని "ఎక్కడ ఎలావున్నది" మరియు అక్కడ అలాగే ప్రాతిపదికన" కింద పేర్కొన్న చట్టంలోని 8వ నిబంధన కింద వేలం ద్వారా విక్రయించాలని నిర్ణయించారు. రుణగ్రహీత/తనఖాదారు /హామీదారు/ సెక్యూర్డు అసెట్/ బకాయిలు /రిజర్వ్ ధర/ తేదీ మరియు సమయం, ఈఎండి మరియు బిడ్ పెరుగుదల మొత్తం వివరాలు క్రింద పేర్కొనబడ్డాయి.

క్ర సం.	రుణగ్రహీతల పేర్లు మరియు ఆస్తులు విక్రయించబడుతున్న రికవరీ కోసం బకాయిలు	స్థిరాస్తులు మరియు స్థిరాస్తుల వివరాలు మరియు రిజర్వ్ ధర	తనిఖీ తేదీ	ఆన్‌లైన్ వేలం తేదీ & సమయం
1 2 3 4 5	కె. గోపాల్, కాంచనం లక్ష్మమ్మ కాంచనం శ్రీనివాస ప్రసాద్, ప్రిన్సెస్ జ్యువెలరీ వర్క్ షాప్, ప్రిన్సెస్ జ్యువెలర్స్ మరియు డిజైనర్లు. 25/11/2021 తేదీ నాటి సెక్షన్ 3(2)నోటీసు ప్రకారం రూ. 2,11,38,222.61/-	శ్రీనివాస నగర్, టెలి కమ్యూనికేషన్ ఆఫీసు రోడ్డు, డోర్ నెం.40/814, ప్లాట్ నెం.14, సర్వే నెం.122, వార్డ్ నెం.40లోని 277.77 చ.గ.ల విస్తీర్ణంతో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, కర్నూలు సబ్-రిజిస్ట్రార్, కర్నూలు జిల్లాలోని ఆస్తి మొత్తం భాగం మరియు **సరిహద్దులు:** ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఇతరుల స్థలం, తూర్పు: ఇంటి నెం.40/814-1, పడమర: ఇంటి నెం.40/814-2. **కొలతలు:** తూర్పు-పడమర: 25 అడుగులు, ఉత్తరం-దక్షిణం: 100' అడుగులు. **రిజర్వ్ ధర: రూ. 1,86,00,000/- (రూపాయలు ఒక కోటి ఎనభై ఆరు లక్షలు మాత్రమే).** **ఈఎండీ: రూ.18,60,000/- (రూపాయలు పద్దెనిమిది లక్షల అరవై వేలు మాత్రమే)**	20.05.2025న ఉ.11 గం.ల నుండి సా.4.00గం.ల మధ్య	26.05.2025న ఉ.11గం.ల నుండి మ.12.30గం.లు, కనీస బిడ్ పెంపుదల రూ.50,000/- (రూపాయలు యాభైవేలు మాత్రమే)

వర్తించే విధంగా తదుపరి వడ్డీతో, యాదృచ్ఛిక ఖర్చులు / ఖర్చులు /ఛార్జీలు మొదలైనవి చెల్లింపు మరియు / లేదా రియలైజేషన్ తేదీ వరకు.

నిబంధనలు మరియు షరతులు:

1) ఇ-వేలం "**ఎక్కడఎలా ఉన్నది**" మరియు "**ఏది ఉన్నదో అదే ప్రాతిపదికన**" అనే వాటిపై నిర్వహించబడుతోంది. **2)** అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, పైన పేర్కొన్న ఆస్తిపై ఎటువంటి భారం లేదు. ఏది ఏమైనప్పటికీ, బిడ్‌ని సమర్పించే ముందు, వేలం వేయబడిన ఆస్తియొక్క శీర్షిక మరియు క్లెయిమ్‌లు/ హక్కులు/ బకాయిలు/ ఆస్తిపై ప్రభావం చూపే భారాలు, గురించిన వారి స్వంతస్వతంత్ర విచారణలను ఉద్దేశించిన బిడ్డర్లు చేయాలి. ఇ-వేలం ప్రకటన ఏర్పడదు మరియు బ్యాంక్ ఏదైనా నిబద్ధత లేదా ఏదైనా ప్రాతినిధ్యంగా పరిగణించబడదు. బ్యాంక్‌కు తెలిసినా లేదా తెలియకపోయినా ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో ఉన్న అన్ని భారాలతో ఆస్తి విక్రయించబడుతోంది. అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదైనా థర్డ్ పార్టీ క్లెయిమ్‌లు/ హక్కులు/ బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు. **3)** బిడ్‌ను సమర్పించే ముందుఅసెట్ మరియు స్పెసిఫికేషన్ గురించి తమను తాము తనిఖీ చేసుకోవడం మరియు సంతృప్తి చెందడం బిడ్డర్ల బాధ్యత. పైనపేర్కొన్న ఆస్తి వివరణకు వ్యతిరేకంగా పేర్కొన్న విధంగా వేలం వేయబడిన ఆస్తి యొక్క తనిఖీ సైట్‌లో ఆసక్తిగల బిడ్డర్లకు అనుమతించబడుతుంది. **4)** ఆసక్తిగల బిడ్డర్లు తమ ఈఎండిని వెబ్ పోర్టల్: **https://eauctions.samil.in** ద్వారా సమర్పించాలి (యూజర్ ఐడి& పాస్‌వర్డ్‌ను **https://eauctions.samil.in**తో పేరునమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగాపొందవచ్చు) లాగిన్ ఐడి& పాస్‌వర్డ్ ద్వారా పొందవచ్చును. ధరావత్తును దిగువ **ఖాతా నెం:50200006492171**, ఖాతా పేరు: ఆన్‌లైన్ వేలంఖాతా-ఆర్‌పిఎం లీగల్, లబ్ధిదారుని పేరు: **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్**, ఐఎఫ్‌సి కోడ్: **HDFC0000240** లో ఎన్ఇఎఫ్టీ/ ఆర్టీజిఎస్ ద్వారా చెల్లించాలి. చెక్కులు/డిమాండ్ డ్రాఫ్ ధరావత్తును మొత్తంగా అంగీకరించబడదని దయచేసి గమనించండి. **5)** వెబ్ పోర్టల్‌లో బిడ్డర్ నమోదు చేసిన తర్వాత (ఒకసారి), బిడ్ డాక్యుమెంట్‌లను సమర్పించే చివరి తేదీ&సమయానికి ముందు వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన ఈ క్రింది పత్రాల కాపీలను అందించడానికి ఉద్దేశించిన బిడ్డర్/కొనుగోలుదారు అవసరం. 1) ఎన్ఇఎఫ్టీ/ ఆర్టీజిఎస్ చలాన్ కాపీ, 2) పాన్ కార్డ్ కాపీ; 3) గుర్తింపు రుజువు/చిరునామా రుజువు (కెవైసి) అనగా ఓటరు ఐడి కార్డ్ / డ్రైవింగ్ లైసెన్స్ / పాస్‌పోర్ట్ / రేషన్‌కార్డ్ మొదలైనవి వాటి యొక్క స్వీయ-ధృవీకరించబడిన కాపీ; అది లేకుండా బిడ్ తిరస్కరించబడుతుంది. అనుబంధం-2 & 3యొక్క స్కాన్‌చేసిన కాపీని అప్‌లోడ్ చేయడం (వెబ్ పోర్టల్:**https://eauctions.samil.in** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సరిగ్గా పూరించిన తర్వాత &సంతకంచేయడం కూడా అవసరం. **6)** లాగిన్ఐడి& పాస్‌వర్డ్‌ను రూపొందిం చడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణమొదలైన వాటిలో సహాయం అవసరమయ్యే ఆసక్తిగల బిడ్డర్లు మెసర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్‌ను సంప్రదించవచ్చు. సంప్రదింపు వ్యక్తి: శ్రీ.అసద్ జావేద్ ఖాన్; **asad.jk@cartradeexchange.com**, ఫోన్: +91-7428695102 మరియు ఏదైనా ఆస్తి సంబంధిత సందేహాల కోసం శ్రీ రాజా అనుమోలు , ఫోన్ నెం: 9396925067 పనిరోజులలో కార్యాలయ వేళల్లో సంప్రదించవచ్చు. **7)** చెల్లుబాటు అయ్యే యూజర్ ఐడి/ పాస్‌వర్డ్ మరియు ఎన్ఇఎఫ్టీ/ ఆర్టీజిఎస్ ద్వారా ఈఎండి ధృవీకరించబడిన చెల్లింపును కలిగిఉన్న కొనుగోలుదారులు మాత్రమే ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనడానికి అర్హులు.**8)** ఆసక్తిగల బిడ్డర్ తమ బిడ్ డాక్యుమెంట్‌లను ఈఎండి (రిజర్వ్ ప్రైస్‌లో10% కంటే తక్కువ కాదు) మరియు అవసరమైన డాక్యుమెంట్‌లను (పాయింట్ నెం.5లో పేర్కొనబడింది) **26.05.2025న ఉ.10:00 గం.లకు** వరకు లేదా ముందుగా పూర్తి చేసిన తర్వాత సమర్పించాలి. నమోదు ప్రక్రియ (ఒకసారి) మరియు వారి స్వంత యూజర్ఐడి/ పాస్‌వర్డ్‌ను రూపొందించడం, పాల్గొనడానికి అర్హులు ఇ-వేలం ప్రక్రియ, నిర్దీత ధృవీకరణ (పత్రాల) మరియు/లేదా అధీకృత అధికారి ఆమోదానికి లోబడి ఉంటుంది. **9)** ఆన్‌లైన్ ఇంటర్-సెబిడ్డింగ్ సమయంలో, బిడ్డర్ తమ బిడ్‌మొత్తాన్ని 'బిడ్ పెంపు మొత్తం' (పైన పేర్కొన్నది) లేదా దాని మల్టిపుల్ ప్రకారం మెరుగుపరచవచ్చు మరియు ఒకవేళ ఇ-వేలంముగింపు సమయంలో చివరి 5 నిమిషాలలో బిడ్ ఉంచబడినట్లయితే, ముగింపు సమయం ఆటోమేటిక్‌గా 5 నిమిషాల పాటు పొడిగించబడుతుంది (ఇ-వేలం ప్రక్రియముగిసే వరకుప్రతిసారీ), లేకుంటే, అది ఆటోమేటిక్‌గా మూసివేయబడింది. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన తర్వాత అత్యధిక బిడ్ మొత్తాన్ని (రిజర్వ్ ధర కంటే తక్కువ కాకుండా) సమర్పించిన బిడ్డర్‌ను అవసరమైన ధృవీకరణ తర్వాత, అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించాలి. **10)** విజయవంతమైన బిడ్డర్ యొక్క ధరావత్తు (ఈఎండి) అమ్మకపు పరిశీలనలో ఉంచబడుతుంది మరియు విజయవంతం కాని బిడ్డర్ల ఈఎండి తిరిగి చెల్లించబడుతుంది. ధరావత్తుకు ఎలాంటి వడ్డీని ఉండదు. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం ధరలో 25%డిపాజిట్ చేయాలి, అధీకృత అధికారి ద్వారా ధరను ఆమోదించినవెంటనే, ఇప్పటికే చెల్లించినఈఎండిని సర్దుబాటు చేయాలి మరియు 15వ రోజు లేదా అమ్మకానికి ముందు దానిలోపు అమ్మకపు ధరలో మిగిలిన 75%ను వ్రాతపూర్వకంగా మరియు అంగీకరించిన విధంగా పొడిగించిన వ్యవధి పూర్తిగా అధీకృత అధికారి యొక్క అభీష్టానుసారం చెల్లించాలి. విజయవంతమైన బిడ్డర్ చెల్లింపులో డిఫాల్ట్ అయినట్లయితే, అటువంటి విజయవంతమైన బిడ్డరు ఇప్పటికే డిపాజిట్ చేయబడిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని తిరిగి వేలం వేయబడుతుంది మరియు డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతకు ఆస్తి/మొత్తానికి సంబంధించి ఎటువంటి దావా/హక్కు ఉండదు. **11)** నిర్దీత క్వాలిఫైడ్ బిడ్డర్లు ఇ-వేలం తేదీకి ముందు మెసర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ పొందవచ్చు. అధీకృత అధికారి/బ్యాంక్ లేదా మెసర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ ఏదైనా ఇంటర్నెట్ నెట్‌వర్క్ సమస్యకు బాధ్యత వహించదు మరియు ఆసక్తిగల బిడ్డర్లు ఇ-వేలం ఈవెంట్‌లో పాల్గొనడానికి సాంకేతికంగా బాగా సన్నద్ధమయ్యారని నిర్ధారించుకోవాలి. **12)** కొనుగోలుదారు వర్తించే స్టాంప్ డ్యూటీలు/అదనపు స్టాంప్ డ్యూటీ/బదిలీ ఛార్జీలు, రుసుము మొ॥నవి మరియు ఎవరికైనా చెల్లించాల్సిన అన్ని చట్టబద్ధమైన/చట్టబద్ధమైన బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, రుసుములు మొదలైనవన్నీ భరించాలి. **13)** అధీకృత అధికారి అత్యున్నత ఆఫర్‌ను అంగీకరించడానికి కట్టుబడి ఉండరు మరియు అధీకృత అధికారికి ఏదైనా లేదా అన్ని ఆఫర్(ల)ని అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా ఇ-వేలం ఏ కారణం చూపకుండానే వాయిదా వేయడానికి/ మార్పుచేయు/ రద్దు చేయడానికి సంపూర్ణ హక్కు ఉంటుంది. **14)** ఆసక్తిగల బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనుటకు మరియు వారి బిడ్లను సమర్పించుటకు ముందుగా మెసర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్ పోర్టల్: **https://eauctions.samil.in** మరియు **www.hdfcbank.com**లో అందుబాటులో ఉన్న ఇ-వేలం నియమ& నిబంధలను గమనించాలి. **15)** ప్రచురణ ఫోర్స్ మజ్యూర్ క్లాజు లోబడి ఉంటుంది. **16)** కాంపిటెంట్ అథారిటీ జారీచేసిన చెల్లుబాటు అయ్యే డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్‌ను ఉద్దేశించిన బిడ్డర్(లు) కలిగిఉండాలి. బిడ్డర్/అమె బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు వీలుగా సదరు డిజిటల్ సర్టిఫికేట్‌ను పొందడం మరియు ఇంటర్నెట్ కనెక్షన్‌తో కూడిన కంప్యూటర్ టెర్మినల్/సిస్టమ్‌కు యాక్సెస్‌ను నిర్ధారించడం బిడ్డర్ యొక్క ఏకైక బాధ్యత. ఆన్‌లైన్‌లో బిడ్డింగ్‌చేసే సమయంలో డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్ మరియు కనెక్టివిటీకి సంబంధించి ఏదైనా సమస్య ఉంటే బిడ్డర్ పూర్తి బాధ్యత ఉంటుంది మరియు ఈ విషయంలో ఎటువంటి క్లెయిమ్ స్వీకరించబడదు. ఉద్దేశించిన బిడ్డరు **https://eauctions.samil.in** లో తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు యూజర్ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందాలి. పాన్ యొక్క నిర్దీత ధృవీకరణ తర్వాత ఇ-వేలం కోసం మెసర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ అందించిన వ్యాలిడ్ ఐడి& పాస్‌వర్డ్‌ను కలిగి ఉన్న బిడ్డర్లు పై పోర్టల్‌లో ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనడానికి అనుమతించబడ్డారు. **17)** చివరి క్షణంలో బిడ్డింగ్‌ను బిడ్డర్ల స్వంత ఆసక్తితో నివారించాలి, అలాంటి అనిశ్చిత పరిస్థితులను నివారించడానికి ఏదైనా లోపం/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం/విద్యుత్ వైఫల్యం మొదలైనవి) **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించదు. విద్యుత్ సరఫరా బ్యాకప్ మొదలైన అన్ని అవసరమైన ఏర్పాట్లు /ప్రత్యామ్నాయాలు చేయండి, తద్వారా వారు అటువంటి పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలుగుతారు.

రుణగ్రహీత/ హామీదారులు ఇ-వేలం తేదీకి ముందు తాజా వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించవలసిందిగా తెలియజేసున్నాం, లేని పక్షంలో ఆస్తి వేలం వేయబడుతుంది/విక్రయించబడుతుంది మరియు బకాయిలు ఏవేని వున్నచో వడ్డీ మరియు ఖర్చులతో రికవరీ చేయబడును.

తేది: 07-05-2025
ప్రదేశం: విజయవాడ

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ కోసం
అధీకృత అధికారి

నిర్లక్ష్యంగా కారు డ్రైవింగ్

ప్రజాశక్తి - గరుగుబిల్లి (పార్వతీపురం మన్యం జిల్లా)

నిర్లక్ష్యంగా ఓ కానిస్టేబుల్ కారు నడుపుతూ ఆటోను వెనుక నుండి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి చెందారు. ఈ సంఘటన పార్వతీపురం మన్యం జిల్లాలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉల్లిభద్ర గ్రామానికి చెందిన బనిశెట్టి గణేష్ (42) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం సాయంత్రం రావుపల్లి గ్రామం నుంచి పార్వతీపురం వెళ్తుండగా సీతారాంపురం జంక్షన్ వద్ద ఖడ్గవలస నుంచి పార్వతీపురం వెళ్తున్న గరుగుబిల్లి పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఆరిక ప్రసాద్ నిర్లక్ష్యంగా కారు నుడుపుతూ ఆటోను వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ గణేష్‌కు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు ఆయనను విజయనగరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. ఈ ప్రమాదంపై పోలీసులు నమోదు చేయకపోవడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు స్టేషన్ ఎదుట సిపిఎం నాయకులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం మృతదేహంతో ఉల్లిభద్ర రహదారిపై ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ.. నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఒక వ్యక్తి మరణానికి కారణమైన కానిస్టేబుల్‌పై కేసు నమోదు చేయకపోవడం అన్యాయమని అన్నారు. ఈ ప్రమాదంపై పోలీసు ఉన్నతాధికారులు సమగ్ర దర్యాప్తు జరిపించాలని, ప్రమాదానికి కారణమైన కానిస్టేబుల్‌పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, మరణించిన ఆటో డ్రైవర్ కుటుంబానికి పరిహారం చెల్లించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక స్టేషన్ ఎస్ఐ రమేష్ నాయుడు ఆందోళనకారులతో మాట్లాడారు. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

రహదారిపై బైటాయించి ఆందోళన చేస్తున్న గ్రామస్తులు, మృతుడి కుటుంబ సభ్యులు

చెమ్మనూర్ క్రెడిట్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్

సమోదిత కార్యాలయం : 3వ అంతస్తు, అవెన్యూ టవర్, తూర్పు ఫోర్ట్, త్రిసూర్ -680005, సిఐఎన్ : U65923KL 2008PLC023560

వేలం నోటీసు

ఖాతాదారులకు రిజిస్టర్ పోస్ట్ ద్వారా వ్యక్తిగతంగా తెలియజేసినప్పటికీ వారు తీసుకున్న బంగారు రుణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా మా వివిధ శాఖలలో 31.03.2025 తేది నాటికి గడువు మించి బకాయి ఉన్న దిగువ పేర్కొన్న గోల్డ్ లోన్ ఖాతా క్రింద తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలను క్రింద చూపిన విధంగా తాలూకా స్థాయి వేలం కేంద్రాలలో బహిరంగా వేలం నిర్వహించబడుతుంది. ఆసక్తి గల బిడ్డర్లు వేలం తేదికి కనీసం ఒక రోజు ముందుగా కంపెనీ బ్యాంక్ ఖాతాలో రూ.5,00,000/- ఇఎమ్‌డి ని చెల్లించాలి మరియు వారి పాన్ కార్డు ఆమోదయోగ్యమైన ఫోటో ఐడిని సమర్పించాలి. వేలంలో పాల్గొనే బిడ్డర్లు అర్హత/ సంఖ్య నిబంధనలు మరియు షరతులను ఇఎమ్‌డి బిడ్డును కంఫర్మ్ చేయటం మొదలైన వాటికి సంబంధించిన అంతిమనిర్ణయం కంపెనీకి ఉంటుంది. వేలంలో తగినంత సంఖ్యలో బిడ్డర్లు పాల్గొననప్పుడు లేదా నిర్ణయించబడిన కనీస మొత్తం పొందడంలో విఫలమైన లేదా ఏ ఇతర చెల్లుబాటు అయ్యే కారణాలు గుర్తించినప్పుడు కంపెనీకి వేలం వేదికను మరియు తేదిని మార్చటానికి కంపెనీ కి పూర్తి హక్కు ఉంటుంది.

వివరాల కోసం సంప్రదించండి : 8606344949 లేదా 8111865577

వేదిక : ఆత్మకూరు శాఖ, తేది : 02.06.2025, సమయం : ఉ.9.30 గం. ఆత్మకూరు : 1013,44,87,1141,42,91,1214,26,60, 1306,28,57,58,73, వెలుగోడు : 375,76,78,80,448,69,533,65,69,88,615,31,35, వేదిక : నందికొట్కూరు శాఖ, తేది : 02.06.2025, సమయం : ఉ.12 గం. నందికొట్కూరు : 888,97,903,06,10,11,12,45,69,1000,04,73,98,1113,15,77,96, **వేదిక :** డోన్ శాఖ : తేది 02.06.2025, సమయం మ.3 గం.- డోన్ : 909, 1028, 1246, 47, 56, 75, 80, 89, 95, 1312, 23,29, 48,1415, 47,59, 60, 72, 1502,10,24,27,34,41,48,57,76,79,91,1624,38,47,51,52,55,56, **వేదిక :** కర్నూలు శాఖ : తేది 03.06.2025, సమయం : ఉ.10 గం. కర్నూలు : 801,34,50,52,80,86,916,35,45,88,97,1017,36 వేదిక : యమ్మిగనూరు శాఖ : తేది : 03.06.2025, సమయం : ఉ.11.30 గం. యమ్మిగనూరు : 4,7,33,63,115,98, **వేదిక :** పట్టికొండ శాఖ, తేది : 03.06.2025, సమయం : 2 గం. పట్టికొండ : 767, 76, 78, 85, 95, 801, 06,17, 29,32, 40, 45, 48, 50, 99, 904, 07, 14, 17, 27, 31, 74, 79, 99, 1012, 22, 23, 27, 28, 33, 42, 45,51,58,64,65,81,84

తాలూకా స్థాయి వేలం కేంద్రాలలో బహిరంగ వేలం విజయవంతంగా పూర్తి కానట్లయితే తిరిగి పున: వేలం దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం జిల్లా స్థాయి వేలం కేంద్రాలలో ఆభరణాలు తిరిగి వేలం వేయబడతాయి.

పున:- వేలం కేంద్రాలు : నంద్యాల- **వేదిక :** డోన్ శాఖ, తేది : 04.06.2025, సమయం : ఉ.10 గం.
కర్నూలు- **వేదిక :** కర్నూలు శాఖ, తేది : 04.06.2025, సమయం : మ.3 గం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జలవనరుల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

నెం. 01/2025-26, తేది : 28.04.2025

పని పేరు : శ్రీ సత్యసాయి జిల్లా కనకల్ మండలం ముండ్లవారిపల్లి గ్రామ సమీపంలోని చెన్నరాయస్వామి గుడి ప్రాజెక్ట్ పర్యవేక్షణ మరియు నిర్వహణతో సహా సమర్థవంతమైన నీటి నియంత్రణ కోసం నీటి పారుదల వ్యవస్థ పునరుద్ధరణ. **అంచనా విలువ :** రూ.32.34 లక్షలు. టెండర్ డాక్యుమెంట్ ఆన్‌లైన్‌లో లభ్యమగు చివరి తేది : 21.05.2025, సా.5 గం. వరకు. తదుపరి వివరాలను ఇ మార్కెట్ ప్లేస్ **www.eprocurement.gov.in** లో చూడగలరు.

DIPRNo: 16307/CL/ADVT/1/1/2021-22

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, ఐ.బి.డివిజన్, పెనుకొండ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

నిట్ నం.టిఓ/5/2025-26, తేది : 30.04.2025

నంద్యాల జిల్లాలో ఎంపిఎల్ఎడిఎస్ గ్రాంట్ క్రింద 1 పని కొరకు ఇ ప్రొక్యూర్మెంట్ ప్లాట్‌ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానించడమైనది. **అంచనా మొత్తం :** రూ.13.00 లక్షలు. టెండర్ షెడ్యూళ్లను ఇ మార్కెట్ ప్లేస్ వద్ద 12.05.2025, మ.3 గం. నుండి 26.05.2025 పొందగలరు. వివరాలను ఇ మార్కెట్ ప్లేస్ అనగా. www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.

DIPRNo: 16297/CL/ADVT/1/1/2021-22

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, పి ఆర్ (పిఐయు) డివిజన్, నంద్యాల.